## లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి



నేడు జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ పట్టణ సీఐ శివశంకర్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ నేడు జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడదగిన కేసులలో, క్రిమినల్ కంపౌండబుల్ కేసులు




జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

శనివారం 14 జూన్ 2025 పేజీలు : 10


# కబ్జా కళ్లల్లో.. కట్టలు చుట్టేసి..!



**చౌటుప్పల్**

వర్షాకాలం మొదలైంది. జిల్లాలో సాగునీటికి ప్రధాన వనరులు చెరువులే. కట్టలకు మరమ్మతులు చేసి, మీటర్ల లోతున నిండిన పూడిక తొలగించి, ఫీడర్ ఛానళ్లను శుభ్రం చేసి వర్షపు నీటితో నింపుకొంటేనే భూగర్భ జలాలు పెరుగుతాయి. ఏటా జూన్ నుంచి సెప్టెంబరు వరకు జిల్లాలో సుమారు ఆరొందల మిల్లీమీటర్ల వర్షపాతం కురుస్తుంది. ఈ నీటిని నిల్వ చేసుకునేందుకు చెరువులను సిద్ధం చేయకపోతే విలువైన వర్షపు నీరు వృథాగా పోయే ప్రమాదముంది. జిల్లాలో 1080 చెరువులు ఉన్నాయి. బీబీనగర్‌లోని పెద్ద చెరువుకు వచ్చే రాచకాల్వ అక్రమణకు గురైంది. 60 ఎకరాల విస్తీర్ణం గల ఈ చెరువు స్థలం ప్రస్తుతం పట్టుమని పదెకరాలు కూడా లేదు. కొందరు ప్లాట్లు చేసి విక్రయిస్తే మరికొందరు పరిశ్రమలు ఏర్పాటుచేసి వ్యాపారాలు చేస్తున్నారు. బీబీనగర్ మండలం - మిగతా2లో

## అంగన్వాడీ కేంద్రాల్లో అక్షరాభ్యాసం




చిట్యాల మండలంలోని వట్టిమర్తి, గుండ్రాంపల్లిలో అమ్మ మాట అంగన్వాడి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వట్టిమర్తి గ్రామంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత,గుండ్రంపల్లిలో ప్రైమరీ స్కూల్ హెచ్ఎం హేమలత ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానంతో పిల్లలకు పౌష్టికాహారంతో పాటు ఆటపాటలతో కూడిన విద్య అంగన్వాడి కేంద్రాల్లో లభిస్తుంది అన్నారు.గ్రామంలోని మూడు సంవత్సరాల పిల్లలందరూ అంగన్వాడి కేంద్రంలో చేరి మంచి పౌష్టికాహారం తీసుకుని మంచి విద్యని అభ్యసించాలని అన్నారు.

## వయోవృద్ధుల సమస్యలు పరిష్కరించాలి

వయోవృద్ధులు నిరాధారణకు గురికాకుండా ప్రభుత్వం వారి సమస్యలు పరిష్కరించాలని సీనియర్ సిటిజన్స్ సంఘం కోదాడ అధ్యక్షులు గడ్డం నరసయ్య, జిల్లా అధ్యక్షులు బొల్లు రాంబాబు లు అన్నారు.



# వయోవృద్ధుల సమస్యలు పరిష్కరించాలి

**వయోవృద్ధుల సంరక్షణ చట్టాన్ని అమలు చేయాలి**

**కోదాడ టౌన్, జూన్ 13 (ప్రజా జ్యోతి):** వయోవృద్ధులు నిరాధారణకు గురికాకుండా ప్రభుత్వం వారి సమస్యలు పరిష్కరించాలని సీనియర్ సిటిజన్స్ సంఘం కోదాడ అధ్యక్షులు గడ్డం నరసయ్య, జిల్లా అధ్యక్షులు బొల్లు రాంబాబు లు అన్నారు. శుక్రవారం ప్రపంచ వయో వృద్ధుల వేధింపుల నివారణ దినోత్సవం జూన్ 15 ఆదివారం కావడంతో ముందుగానే పట్టణంలో ర్యాలీ నిర్వహించి అనంతరం వృద్ధులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కాలంలో వయో వృద్ధుల పై వేధింపులు, దాడులు అధికమవుతున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యుల,బంధువుల నిరాదరణకు గురై వయో వృద్ధులు రోడ్ల పాలవుతున్నారన్నారు.ప్రభుత్వ అధికారులు వయోవృద్ధుల సమస్యలపై స్పందించి నిరాదరణకు గురి చేస్తున్న కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించి వయోవృద్ధులకు ఆశ్రయం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు



బొల్లు.రాంబాబు, కోదాడ అధ్యక్షులు గడ్డం నర్సయ్య, విద్యాసాగర్ రావు,పోట్ల జగన్ మోహన్ రావు, వేనేపల్లి శ్రీనివాసరావు, రఘువర ప్రసాద్, కృష్ణమూర్తి, కోటయ్య, సాంబులు, భిక్షం, రంగారావు, బాలేమియా, రమేష్, సత్యనారాయణ, జాన్ షరీఫ్, నరసింహారావు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో అక్షరాభ్యాసం





**ఘనంగా బడిబాట కార్యక్రమం**

**చిట్యాల జూన్ 13(ప్రజా జ్యోతి)బీ** చిట్యాల మండలంలోని వట్టిమర్తి, గుండ్రాంపల్లిలో అమ్మ మాట అంగన్వాడి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వట్టిమర్తి గ్రామంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత,గుండ్రంపల్లిలో ప్రైమరీ స్కూల్ హెచ్ఎం హేమలత ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానంతో పిల్లలకు పౌష్టికాహారంతో పాటు ఆటపాటలతో కూడిన విద్య అంగన్వాడి కేంద్రాల్లో లభిస్తుంది అన్నారు.గ్రామంలోని మూడు సంవత్సరాల పిల్లలందరూ అంగన్వాడి కేంద్రంలో చేరి మంచి పౌష్టికాహారం తీసుకుని మంచి విద్యని అభ్యసించాలని అన్నారు.కొత్త మెనూలో భాగంగా ఈరోజు ఎగ్ బిర్యానీ వండి చిన్నారులకు గర్భిణీ బాలింతలకు వడ్డించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నర్ర వినోద మోహన్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ పరమేష్, ప్రైమరీ స్కూల్ హెచ్.ఎం జానకి, ఉపాధ్యాయులు సరస్వతి, అంగన్వాడీ టీచర్స్ ఇందిరా,అరుణ,పి లక్ష్మమ్మ,బి జంగమ్మ,బి ఇందిర,డి కళమ్మ, ఆయాలు కృష్ణమ్మ,కవిత గర్భిణీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# మండల మహిళా సమాఖ్య కార్యవర్గం ఎన్నిక

**నూతన అధ్యక్షురాలు గా గుండగాని జమున**

**తుంగతుర్తి, జూన్ 13,(ప్రజా జ్యోతి):** మహిళ స్వయం సహాయక సంఘాలకు నూతన మండల సమాఖ్య సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. కొత్త బైల ప్రకారం రాష్ట్ర చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని సమాఖ్య సంఘం కార్యాలయంలో ప్రస్తుత అధ్యక్షురాలు నాగమ్మ కార్యదర్శి పార్వతమ్మ అధ్యక్షతన సమైక్య పదాధికారులు ఎన్నికలు నిర్వహించారు.మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న 27 స్వయం సహాయక సంఘాలకు గాను 19 గ్రామ సంఘాల నుండి అధ్యక్షులు హాజరు అయ్యారు.ఆసక్తి ఉన్న మహిళలకు సమావేశం నిర్వహించి, ఏకగ్రీవంగా ఎన్నికకు మద్దతు తెలిపారు. మండల సమాఖ్య అధ్యక్షురాలు గా తూర్పు గూడెం గ్రామానికి చెందిన గుండగాని జమున, ప్రధాన కార్యదర్శిగా అన్నారం గ్రామానికి



చెందిన మమత, కోశాధికారిగా సంగెం గ్రామానికి చెందిన మల్లికలు ఎన్నికయ్యారు. ఈ కమిటీ పదవి కాలం 2 సంవత్సరాలు కొనసాగనున్నట్లుగా అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం కొమ్ము రాంబాబు, సిసి రామయ్య ,స్వయం సహాయక మహిళలు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూల్ వద్దు గవర్నమెంట్ స్కూల్ ముద్దు

**-సామూహిక అక్షరాభ్యాసంలో పాల్గొన్న ఎంఈఓ సైదా నాయక్**



**హుజూర్ నగర్ జూన్ 13 (ప్రజా జ్యోతి)** ప్రైవేట్ స్కూల్ వద్దు గవర్నమెంట్ స్కూల్ ముద్దు అని హుజూర్ నగర్ ఎంఈఓ సైదా నాయక్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎంపీపీ ఎస్ ముత్యాలమ్మ వీధి స్కూల్ నందు చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఆటపాటలతో విద్యాబోధన భోజన సౌకర్యం మౌలిక సదుపాయాలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రామతారక టీచర్స్ కళావతి షర్మిల స్వర్ణలత సి ఆర్ పి బ్రహ్మం అంగన్వాడీ టీచర్స్ ఇట్టిమల్ల రేణుక ఆకుల రజని మీసాల నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## క్షయ నివారణ పై అవగాహన శిబిరం



**గరిడేపల్లి,జూన్ 13(ప్రజా జ్యోతి):** క్షయ వ్యాధి పట్ల ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పీహెచ్ సీ వైద్యాధికారి వి. నరేష్ అన్నారు.శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం లచ్యతండా గ్రామంలో క్షయ నివారణ పై అవగాహన శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు,ఆకలి మందగించడం,బరువు తగ్గిపోవడం,రాత్రిపూట జ్వరం రావడం,దగ్గినప్పుడు రక్తం పడడం ఇటువంటి లక్షణాలు ఉన్నవారు మరియు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు తప్పకుండా తెమడ పరీక్షలు చేయించుకోవాలి అన్నారు. ముందస్తుగా వ్యాధిని గుర్తించి ఆరు నెలల పాటు మందులు వాడితే వ్యాధి తగ్గిపోతుందని లేకపోతే ప్రాణాంతకం అవుతుందని అన్నారు. లక్షణాలు ఉన్నట్లయితే తప్పనిసరిగా పరీక్షలు చేయించుకోవాలన్నారు. వ్యాధి నిర్ధారణ జరిగినట్లయితే వీరికి ఉచితంగా ఆరు నెలల పాటు మందులు ఇచ్చి పోషకాహార కిట్టును కూడా అందజేస్తామ న్నారు.సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.డెంగ్యూ, మలేరియా,చికెన్ గునియా, మెదడువాపు,ఫైలేరియా వ్యాధులు దోమల ద్వారా వ్యాప్తి చెందుతాయని దోమలు వృద్ధి చెందకుండా చూసుకోవాలన్నారు. ఫ్రైడే డ్రైడే పాటించి ఇంటి చుట్టుపక్కల మురికి నీటి ఆవాసాలు లేకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ఎన్ అంజయ్య గౌడ్, ఎంఎల్ హెచ్ పి అశోక్, ఎల్ టి ఉపేందర్, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, ఏఎన్ఎం సైదమ్మ, ఆశా కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వెంపటి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం



**తుంగతుర్తి, జూన్ 13,(ప్రజా జ్యోతి):** ప్రభుత్వ బడులలో ప్రైవేటుకు దీటుగా విద్యాబోధన ఉంటుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట్రామనరసమ్మ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వెంపటి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు వెంకట్రామనరసమ్మ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు చిన్నారుల చేత అక్షరాలు దిద్దించారు. అనంతరం తల్లిదండ్రులకు బడి ప్రాముఖ్యతను వివరించారు. పాఠశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు కృషి చేయాలని సూచించారు.ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ.. పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణం, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యా బోధన చేస్తున్నామని, ఉచిత పాఠ్యపుస్తకాలు,రెండు జతల యూనిఫార్మ్, క్రీడలు విభిన్న సంస్కృతిక కార్యక్రమాలలో ప్రోత్సహిస్తున్నామని అన్ని రకాల ప్రవేశ పరీక్షలకు తర్ఫీదు ఇస్తున్నామని, తెలిపారు.ఎలాంటి ఫీజులు లేకుండా నాణ్యమైన విద్య అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యయులు పాలకుర్తి ఎల్లయ్య,మల్లెపాక రవీందర్,గుండ్ల ఆంజనేయులు గట్టు మాధవి, బండారు భవాని,జీడి అనిల్ కుమార్, మిట్టగడుపుల విక్రమ్,మాలోత్ కృష్ణ,శిలోజు రమాదేవి,విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నూతన అధ్యక్షురాలు గా గుండగాని జమున



**తుంగతుర్తి, జూన్ 13,(ప్రజా జ్యోతి):**ఢమహిళ స్వయం సహాయక సంఘాలకు నూతన మండల సమాఖ్య సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. కొత్త బైల ప్రకారం రాష్ట్ర చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని సమాఖ్య సంఘం కార్యాలయంలో ప్రస్తుత అధ్యక్షురాలు నాగమ్మ కార్యదర్శి పార్వతమ్మ అధ్యక్షతన సమైక్య పదాధికారులు ఎన్నికలు నిర్వహించారు.మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న 27 స్వయం సహాయక సంఘాలకు గాను 19 గ్రామ సంఘాల నుండి అధ్యక్షులు హాజరు అయ్యారు.ఆసక్తి ఉన్న మహిళలకు సమావేశం నిర్వహించి, ఏకగ్రీవంగా ఎన్నికకు మద్దతు తెలిపారు. మండల సమాఖ్య అధ్యక్షురాలు గా తూర్పు గూడెం గ్రామానికి చెందిన చెందిన మమత, కోశాధికారిగా సంగెం గ్రామానికి చెందిన మల్లిక లు ఎన్నికయ్యారు. ఈ కమిటీ పదవి కాలం 2 సంవత్సరాలు కొనసాగనున్నట్లుగా అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం కొమ్ము రాంబాబు,సిసి రామయ్య ,స్వయం సహాయక మహిళలు పాల్గొన్నారు.

# రెవిన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం**



**నిడమనూరు, జూన్ 13(ప్రజాజ్యోతి):** భూ భారతి చట్టం-2025 లో రెవిన్యూ సదస్సు రైతులు సద్వినియోగం చేసుకోవాలని నిడమానూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం , నిడమానూరు తహశీల్దార్ జంగాల కృష్ణయ్య లు పేర్కోన్నారు.శుక్రవారం మండలంలోని రేగులగడ్డ గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో నిడమానూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం ,నిడమానూరు తహశీల్దార్ జంగాల కృష్ణయ్య,లు మాట్లాడుతూ ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం -2025 తీసుకొచ్చిందని తెలిపారు. అదేవిధంగా చట్టంలోని పలు అంశాలను రైతులకు వివరించారు.రేగులగడ్డ గ్రామానికి చెందిన రైతులు పలు సమస్యలపై 125 దరఖాస్తులు అందించారు. ఇందులో మిస్సింగ్ సర్వే నెంబర్ 17, పెండింగ్ మ్యుటేషన్- 0, డిఎస్ పెండింగ్ -0, విస్తీర్ణం సవరణ 16, భూమి స్వభావం 0 ,ఆధార్ చేంజ్ 2, పివోబి రిమూవల్ - 1, అసైన్ మెంట్ -18, ,ఇనాం- 0, ఫౌతి 5,ఇతర దరఖాస్తులు -66లు అందాయి. ఈకార్యక్రమంలో పిసిసి డెలికేట్ మెంబర్ ముంగిశివమారయ్య, కోండాశ్రీనివాస్ రెడ్డి,జంగిలి రామయ్య, నిడమనూరు డిటి మల్లికార్జున్, ఆర్ ఐ లు సందీప్, రాజిరెడ్డి ,సీనియర్ అసిస్టెంట్ టివి మోహన్ కృష్ణ, జూనియర్ అసిస్టెంట్ హఫీజ్, బి సైదులు, జే.ఈశ్వర్ ,బి.ఆంజనేయులు, సిహెచ్ జనార్ధన్, అనిల్, రెవిన్యూ సిబ్బంది, రైతులు, తదితరులు, పాల్గొన్నారు

## విమాన ప్రమాద మృతులకు నివాళులు



**కోదాడ టౌన్,జూన్ 13 (ప్రజా జ్యోతి):** గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ లో జరిగిన ఘోర విమాన ప్రమాదంలో మృతి చెందిన వారికి కోదాడ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (లియాఫీ) ఏజెంట్ల సమైక్య అధ్యక్షులు కంజుల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ప్రమాదంలో ప్రయాణికులు, సామాన్యులు సహా ఎంతో భవిష్యత్ ఉన్న వైద్య విద్యార్థులు మరణించడం బాధాకరమని రెండు నిమిషాలు మౌనం పాటించి మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి సొందిమియా, ఏడియం సంజీవయ్య, ఏబీఎమ్ రాము, పోతుగంటి వెంకటాద్రి, ప్రభాకర్ రెడ్డి, సుబ్రమణ్యం, అహమ్మద్ అలీ, వీరారెడ్డి, రాజశేఖర్, అమర్ సింగ్, విజయ శంకర్, కన్నయ్య, సైదా, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై రీల్స్ చేస్తే తాటతీస్తాం

**పట్టణ సీఐ హెచ్చరిక పలువురు యువకులకు కౌన్సిలింగ్**



**కోదాడ టౌన్, జూన్ 13 (ప్రజా జ్యోతి):** హద్దు మీరి ప్రజలకు వాహనదారులకు ఇబ్బందులు కలిగించేలా హైవే మీద స్టంట్ లు రిల్స్ చేస్తే తాట తీస్తామని పట్టణ సీఐ శివ శంకర్ నాయక్ హెచ్చరించారు. గురువారం స్టంటు రీల్స్ చేస్తున్న కొంతమంది యువకులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. వాహనదారులను ప్రజలను భయపెట్టేలా స్టంట్ లతో అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్న అన్నారు మరోసారి ఇటువంటివి ఘటనలు పునరావృతమైతే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## నడిగూడెంలో ఉపాధి పనులపై సమీక్ష.



**నడిగూడెం ,జూన్ 13 ,ప్రజా జ్యోతి:** ఉపాధి పనులను నాణ్యతతో చేపట్టాలని ఎంపీడీవో హరిసింగ్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ పనులపై పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉపాధి కూలీలకు వంద రోజులు పని దినాలు కల్పించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని, అత్యవసరమైన పనులు వెంటనే చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఈసి శ్రీనివాస్, టీఏ సురేష్, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రుల్లో సహజ కాన్పుల అయ్యేలా చూడాలి

**జిల్లా వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్**



**తుంగతుర్తి, జూన్ 13,(ప్రజా జ్యోతి):** ప్రభుత్వ ఆస్పత్రుల్లో గర్భిణులు సహజ కాన్పు అయ్యేలా చూడాలని, ఇందుకు వారికి అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని సూర్యాపేట జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ ఆరోగ్య సిబ్బందికి సూచించారు. శుక్రవారం అర్వపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలకు నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రస్తుత సీజన్లో కీటక జనిత వ్యాధులు, కలుషిత నీరు, ఆహారం ద్వారా వచ్చే వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. దోమల ద్వారా వ్యాప్తి చెందే మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, బోద వ్యాధి, మెదడు వాపు గురించి, కలుషిత ఆహారం ద్వారా వచ్చే టైఫాయిడ్, కామెర్లు, నీళ్ల విరేచనాలు, బంక విరేచనాలు, కలరా గురించి అవగాహన కల్పించడం ద్వారా అరికట్టవచ్చునని తెలిపారు. గర్భిణీలకు క్రమ తప్పకుండా ప్రభుత్వ ఆస్పత్రుల్లో పరీక్షలు చేయించాలని, సహజ కాన్పులు అయ్యే విధంగా సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. ఆరోగ్య సిబ్బంది సమయపాలన పాటించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ భూక్య నగేశ్ నాయక్, సీహెచ్ఓ మాలోతు బిచ్చునాయక్, సూపర్ వైజర్ లలిత, ఎంఎల్హెచ్పీలు, ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

**పట్టణ సిఐ శివశంకర్**



**కోదాడ టౌన్, జూన్ 13 (ప్రజా జ్యోతి):** నేడు జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ పట్టణ సీఐ శివశంకర్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ నేడు జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడదగిన కేసులలో, క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, డ్రంకన్ డ్రైవ్ కేసులు, మోటారు ట్రాన్స్పోర్ట్ రోడ్డు నిబంధనలు ఉల్లంఘన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ మొదలగు కేసుల్లో కక్షిదారులు రాజీ పడే అవకాశం ఉంటుంది అని తెలిపినారు. రాజీయే రాజ మార్గమన్నారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృదా చేసుకోవద్దన్నారు. న్యాయశాఖ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఎవరైనా తమ కేసులలో రాజీ కావాలి అనుకున్నవారు సంబంధిత పోలీస్ అధికారులకు సంప్రదించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందన్నారు.

# అత్యాధునిక వైద్య సేవలు పేదలకు చేరువ చేయాలి

**సరసమైన ధరలో మెరుగైన వైద్యంతో ప్రజాదరణ పొందాలి**

**లోటస్ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో కాంగ్రెస్ పెద్దలు జానారెడ్డి, మండలి చైర్మన్ గుత్తా**



**మిర్యాలగూడ, జూన్ 13,( ప్రజాజ్యోతి ):** అత్యాధునిక వైద్య సేవలు తక్కువ ధరకే సామాన్యులకు అందించి ప్రజాధరణ పొందాలని కాంగ్రెస్ కురువృద్ధులు, కాంగ్రెస్ వ్యూహారాల కమిటీ సభ్యుడు కుందూరు జానారెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి లు అన్నారు. శుక్రవారం పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన లోటస్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో అత్యవసర కేసులు, శస్త్ర చికిత్సలు అవసరమైతే పట్టణాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని కానీ అత్యధిక టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిన తర్వాత దినదినాభివృద్ధి చెందుతున్న మిర్యాలగూడ పట్టణంలో కూడా ఆధునిక వైద్యం అందుబాటులోకి రావడం శుభ సూచకమన్నారు. ఆయకట్టు ప్రాంతంలో గ్రామాలు, గిరిజన తండాలు ఎక్కువగా ఉన్నాయని, అనుభవజ్ఞులైన డాక్టర్లు, అత్యధునిక వైద్య సేవలను పేదలకు అందుబాటు ధరలలో అందిస్తూ ప్రజల ఆదరాభిమానాలు పొందాలని కోరారు.డాక్టర్లు రోగులపట్ల ఆర్థికపరమైన దృష్టి తో కాకుండా, మానవత్వంతో వ్యవహరిస్తూ వారి అభిమానాన్నిసంపాదించాలన్నారు. ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ప్రజల సౌకర్యం కోసం అత్యధునిక వైద్య సేవలతో మరో ఆసుపత్రి పట్టణానికి అందుబాటులోకి రావడంఅభినందనీయమన్నారు. ప్రజల ఆదరాభిమానాలు పొందుతూ ఆసుపత్రి అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. డాక్టర్లకు,మేనేజ్మెంట్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్ఓ కేసా రవి, ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ కొండ రాంబాబు, డాక్టర్లు సంజయ్ కుమార్ జనరల్ ఫిజీషియన్, జగదీశ్ రెడ్డి (ఆర్థో), కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిరుమర్రి కృష్ణయ్య, పగిడి రామలింగయ్య యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, గోదాల జానకిరామ్ రెడ్డి, తలకొప్పుల సైదులు, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.


## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు



**వలిగొండ జూన్13(ప్రజాజ్యోతి న్యూస్)** రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు అయిన ఘటన మండలంలోని అక్కంపెళ్ళి వద్ద శుక్రవారం చోటుచేసుకుంది. 108 సిబ్బంది, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరుకు చెందిన అనిల్ (35) అను వ్యక్తి వృత్తి రీత్యా ఔటర్ రింగ్ రోడ్డులో టోల్ గేటు వద్ద విధుల నిర్వర్తిస్తూ రామన్నపేట మండలంలోని పల్లివాడ బంధువుల ఇంటికి తన మోటారు సైకిల్ పై వస్తుండగా రోడ్డుపై ఉన్న గుంతలో పడి మోటారు సైకిల్ అదుపుతప్పి అనిల్ కిందపడిపోయారు. వెనుకనుండి వస్తున్న లారీ అనిల్ కాలుపై నుండి వెళ్లడంతో అతనికి తీవ్ర గాయాలు అయ్యాయి. అతనిని వెంటనే వైద్యం నిమిత్తం 108 వాహనంలో భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.


## స్వయం సహాయక బృందాలకు చెక్కులు పంపిణి

**మున్సిపల్ కమీషనర్ నల్గొండ**



**నల్గొండ జూన్ 13 (ప్రజా జ్యోతి)** 100 రోజుల ప్రణాళికలో భాగంగా నల్గొండ మున్సిపాలిటీ లో, సి డి ఎం ఏ ఆఫీస్ నుండి డిప్యూటీ డైరెక్టర్ మరియు నల్గొండ కమీషనర్ అధ్వర్యం లో స్వయం సహాయక బృందాలకు చెక్కులు పంపిణీ చేయడం జరిగింది.అదే విధంగా పట్టణం లోని వివిధ ప్రాంతాల్లో వరద కాల్వల శుభ్రత ని పర్యవేక్షించడం మరియు ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ని కూడా పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణం లో జరుగుతున్న కార్యక్రమాలని చూసి డిప్యూటీ డైరెక్టర్ వి. సాయినాథ్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత




**అనంతగిరి, జూన్, 13,(ప్రజా జ్యోతి)** మండల పరిధిలో గురువారం రాత్రి సమయంలో గొండ్రియాల గ్రామానికి చెందిన పైడిపల్లి అశోక్ అను అతను తన యొక్క ట్రాక్టర్ తో యుక్తంగా గొండ్రియాల గ్రామ శివారులో గల పాలేరు వాగు నుండి అక్రమంగా ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను రవాణా చేయుచుండగా పోలంపల్లి నగేష్ గిరిద్వార్ తాసిల్దార్ ఆఫీస్ అనంతగిరి వారు పట్టుబడి చేసి అనంతగిరి పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వగా పైడిపల్లి అశోక్ పై కేసు నమోదు చేసినారని అనంతగిరి ఎస్సై కుమార్ తెలిపారు. ఇసుక అక్రమంగా తరలిస్తే చర్యలు తీసుకుంటామని, వారు ఎంతటి వారైనా ఉపేక్షించేదిలేదని పేర్కొన్నారు

# నార్మల్ డెలివరీ అని అలసత్వం తో బాలుడు మృతి

**ఆసుపత్రి చుట్టూ ముట్టిన గిరిజన సంఘాలు**
**దాక్టర్ల నిర్లక్ష్యం కారణంగానే బాలుడు మృతి**
**ప్రభుత్వ ఉద్యోగం కోటి నగదు ఇవ్వాలి అని ఆసుపత్రి ముందు బైఠాయింపు**
**జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ ఆఫీస్ కి తాళం వేస్తాం**




**నల్లగొండ జూన్ 13 (ప్రజా జ్యోతి)** గుడిపల్లి మండలం కి చెందిన కేషనేనిపల్లి తండా చెందిన జటోతూ ఝాన్సీ ఈనెల 6న 8 నెలల గర్భం తో ఆసుపత్రికి వచ్చింది.ఆమెను పరిశీలించి న డాక్టర్లు వార్డులో ఉంచారు.ఆమెకు కొంత కడుపునొప్పి తీవ్ర తరం అవ్వడం తో నిన్న సాయంత్రం డెలివరీ చేయగా బాబు పుట్టాడు.బాబు చనిపోయాడు.ఆమె కు అనారోగ్యం విషమించడం తో తల్లి ని గాంధీ ఆసుపత్రికి తరలించారు ఆమె పరిస్థితి విషమం గా ఉండటం తో ఆమె తరుపున బంధువులు నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి దాక్టర్ల నిర్లక్ష్యం అని లంబాడా హక్కుల నాయకులు పెద్ద ఎత్తున అక్కడకి చేరుకొని కలెక్టర్ వచ్చే వరకు మేము కదలము అని జిల్లా వైద్య అధికారిని అలాగే జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ని తక్షణం సస్పెన్షన్ చేయాలని డిమాండ్ చేశారు.గిరిజన సంఘాల నాయకులు మాట్లాడుతూ నల్లగొండలో అధికార యంత్రంగం జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ చీమ కుట్టినట్లు కూడా వ్యవహరించడం లేదు అని రాష్ట్ర స్పెషల్ బ్రాంచ్ వాళ్ళకి తెలిపినట్లు.అవసరం అయితే జిల్లా కలెక్టర్ కార్యాలయం కి జిల్లా ఎస్పీ కార్యాలయం కి కూడా తాళం వేస్తాం అని హెచ్చరించారు.అలాగే బాబు కుటుంబానికి మూడు ఎకరాల భూమి,ప్రభుత్వ ఉద్యోగం,ఒక కోటి నగదు ఇవ్వాలని.తక్షణమే ఆ వైద్యులు ను విధుల నుండి తీసివేయలని అట్రాసిటీ కేసు నమోదు చేసి మాకు కాపీ ఇస్తేనే ఇక్కడ నుండి లేస్తాము అని డిమాండ్ చేస్తున్నారు. సంఘటన దురదృష్టకరం: ఆర్డీవో అశోక్ రెడ్డి: ఆసుపత్రికి చేరుకున్న ఆర్డీవో బాధితకుటుంబాలతో,గిరిజన నాయకులతో మాట్లాడారు సంఘటన దురదృష్టకరం అని అన్నారు.మీ డిమాండ్లును మాకు తెలుపండి.అలాగే మీ సమస్యని పరిష్కారించే దిశగా పని చేద్దాం అని డిమాండ్స్ ని పేపరు రూపములో రాయండి చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అన్నారు.ఈ విషయం కలెక్టర్ స్థాయిలో ఉంది అని అన్నారు.ఇలాంటి సంఘటనలు జరిగినపుడు 25 వేలు నేను తక్షణ సహాయం చేస్తా అని అన్నారు.మీ డిమాండ్లు కలెక్టర్ తో మాట్లాడి చేస్తాం అన్నారు.

# ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం

**పండగ వాతావరణంలో బడిబాట కార్యక్రమం**



**గరిడేపల్లి,జూన్ 13(ప్రజా జ్యోతి):** పండగ వాతావరణంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల విద్యాధికారి పి.ఛత్రు నాయక్ తెలిపారు.శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం సర్వారం ప్రాథమికోన్నత పాఠశాల (ఎంపీయుపిఎస్)లో విద్యార్థులు,పెద్దలు,తల్లిదండ్రులతో భాగస్వామ్యం బడి బాట కార్యక్రమం చేపట్టారు. మండలంలో సర్వారం ఎంపీయుపిఎస్ పాఠశాలగా కలెక్టర్ ద్వారా ఉత్తమ అవార్డు అందుకున్నట్లు తెలిపారు. ఎంఈఓ చేతుల మీదుగా ఉచిత పాఠ్య పుస్తకాలు,ఏక రూప దుస్తువులు అందించటం జరిగింది.అనంతరం గ్రామ మాజీ సర్పంచ్ సాముల వెంకట్ రెడ్డి తల్లిదండ్రులు కీ.శే సాముల లచ్చిరెడ్డి,జానమ్మ భార్య కీ.శే కళావతి (మాజీ సర్పంచ్) జ్ఞాపకార్థం విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన స్కూల్ బ్యాగ్స్,ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందించారు.గురుకుల సీట్లు సాధించిన విద్యార్థులకు మెడల్స్ అందించారు.తాళ్ళ మల్కాపురం,సర్వారం ప్రాథమికోన్నత పాఠశాలలో, గరిడేపల్లి,కీతవారి గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో తల్లిదండ్రుల సమక్షంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏపీసి సిద్ధం,త్రివేణి, ప్రధానోపాధ్యాయులు మేకల రాజారావు,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఎం. సువర్ణ,సిఆర్పి అశోక్, వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు మాధవరపు గోవిందు,బి. సైదులు, ఎస్. వెంకటేశ్వర్లు, ఎంపిటిసి బారెడ్డి శ్రీనివాస రెడ్డి,సోమిరెడ్డి రామిరెడ్డి, కర్నాటి సత్య నారాయణ రెడ్డి,సాముల కోటి రెడ్డి,మైల సీతయ్య,బుద్దె గోపయ్య, అంగన్వాడి టీచర్లు,హెల్త్ డిపార్ట్మెంట్ వారు, తల్లిదండ్రులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

**- ఎస్ఐ ప్రవీణ్ కుమార్**



**మునగాల జూన్ 13 (ప్రజా జ్యోతి):-** ఈ రోజు జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ నేడు జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడదగిన కేసులలో, క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, డ్రంకన్ డ్రైవ్ కేసులు, మోటారు ట్రాన్స్పోర్ట్ రోడ్డు నిభందనలు ఉల్లంఘన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ మొదలగు కేసుల్లో కక్షిదారులు రాజీ పడే అవకాశం ఉంటుంది అని తెలిపినారు. రాజీయే రాజ మార్గమన్నారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృదా చేసుకోవద్దన్నారు. న్యాయశాఖ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఎవరైనా తమ కేసులలో రాజీ కావాలి అనుకున్నవారు సంభందిత పోలీస్ అధికారులకు సంప్రదించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందన్నారు.

## గ్రామ సంఘాల పదాధికారుల శిక్షణ కార్యక్రమం

**నల్గొండ జిల్లా డిఆర్డిఓ వై శేఖర్ రెడ్డి**



**నాంపల్లి, జూన్ ,13(ప్రజా జ్యోతి):**మండల కేంద్రంలోని మహిళ సమాఖ్య కార్యాలయంలో శుక్రవారం నూతన గ్రామ సంఘాల పదాధికారుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నల్గొండ జిల్లా డిఆర్డిఓ వై. శేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామ సంఘం సమావేశాలలో హాజరు శాతం పెంచడం, పుస్తక నిర్వహణ, స్త్రీ నిధి రికవరీలో చేయవలసిన ఆవశ్యకత మరియు రాబోయే కాలంలో చేయవలసిన కార్యచరణ ప్రణాళిక పలు అంశాలపై శిక్షణ నిర్వహించినట్లు తెలిపారు. ప్రభుత్వం మహిళా సంఘాలకు అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలు ఎన్ఆర్ఈజీఎస్ నుండి అందిస్తున్న ఇంకుడు గుంతలు, బహిరంగ మల విసర్జన, చెట్ల పెంపకం,గేదెల షెడ్స్ నిర్మాణం వంటి పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి ఎంపీడీవో శర్మ, డిపిఎం అరుణ్ కుమార్, ఏపీఓ వెంకటేశ్ , ఏపిఎం వినోద్ కుమార్, సిసి లు , సిఆర్పిలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యులు సంఘటితంగా ఉండాలి

**కోదాడ టౌన్, జూన్ 13 (ప్రజా జ్యోతి):** ఆర్య వైశ్యులు సంఘటితంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘ నూతన అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఈనెల 15న జిల్లా ఆర్యవైశ్య నూతన కార్యవర్గం పట్టణంలో ప్రమాణ స్వీకారం చేస్తున్న నేపథ్యంలో శుక్రవారం వైశ్య సంఘ నాయకులతో కలిసి కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకుగా ఉండే ఆర్య వైశ్యులు ఐక్యంగా ఉండి రాజకీయంగా, ఇతర రంగాలపరంగా ముందుండాలన్నారు.సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘ నూతన కార్యవర్గం ఈ నెల 15న స్థానిక గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో ప్రమాణ స్వీకారం చేయనున్నందున జిల్లా పరిధిలోని ఆర్యవైశ్య సోదర సోదరీమణులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైశ్య సంఘ నాయకులు మా శెట్టి అనంత రాములు, ఇరుకుల్ల చెన్నకేశవరావు, ఇమ్మడి రమేష్, ఒరుగంటి ప్రభాకర్, నూనె గాదంశెట్టి శ్రీనివాసరావు, ఇమ్మడి అనంత చక్రవర్తి, గుడి గుంట్ల సాయి, బచ్చు రామారావు తదితరులు పాల్గొన్నారు.



# క్షయ వ్యాధి స్క్రీనింగ్






## పరీక్షలు పెంచాలి

### స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్

**నల్గొండ జూన్ 13(ప్రజాజ్యోతి ప్రతినిధి):** క్షయ వ్యాధి స్క్రీనింగ్ పరీక్షలు పెంచాలని స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన “జిల్లా టిబి ఫోరం” సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2025- 26 నాటికి జిల్లాలో టి బి లేకుండా చూడాలని అన్నారు. ఇందులో భాగంగా టిబి పరీక్షలను వేగవంతం చేయడం, గుర్తించిన వారికి సరైన విధంగా చికిత్స అందించడం, గుర్తించిన ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రాలలో సైతం ఎలాంటి ఇబ్బందులు లేకుండా టి బి పరీక్షలు నిర్వహించాలని చెప్పారు. జిల్లాలో క్షయ వ్యాధిని నియంత్రించడంలో స్వచ్ఛంద సంస్థలు పూర్తిగా సహకరించాలని కోరారు. టి బి వెయ్యి రూపాయలు చొప్పున ఇస్తున్నదని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంతకుముందు జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ కళ్యాణ చక్రవర్తి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం 10 మిలియన్ల మంది క్షయ వ్యాధికి గురవుతున్నారని, భారతదేశంలో 27 నుండి 29 లక్షలు, తెలంగాణలో 60 నుండి 70 వేల మంది, నల్గొండ జిల్లాలో మూడు వేల మంది నమోదవుతుందగా ఈ సంవత్సరం ఇది 2200 కు తగ్గిందని తెలిపారు. టి బి సోకిన వారిని త్వరగా గుర్తించడంతో పాటు, సరైన విధంగా చికిత్స అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, టి బి సోకిన వ్యక్తుల కుటుంబాలకు పరీక్షలు నిర్వహిస్తున్నామని డిసెంబర్ 2025 నాటికి పూర్తిగా టి బి ని నిర్మూలించే దిశగా కృషి చేయడం జరుగుతున్నదని, గత నెల 26 నుండి టి బి నివారణ ప్రచారాన్ని తీవ్రతరం చేసే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని, ఇందులో భాగంగా 67 శిబిరాలను నిర్వహించి,13 వేల మందికి పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ డిఎంహెచ్ ఓ వేణుగోపాల్ రెడ్డి, ఆర్డిఓ వై అశోక్ రెడ్డి, ఇంచార్జి జిల్లా పరిషత్ సీఈవో శ్రీనివాసరావు, వరల్డ్ ఆరోగ్య సంస్థ ప్రతినిధి బ్లేస్సి ఎస్తర్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు,తదితరులు హాజరయ్యారు.

# తిప్పర్తి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ





## ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ద్వారా సాధారణ ప్రసవాలను పెంచాలని

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ జూన్ 13(ప్రజాజ్యోతి ప్రతినిధి):** తిప్పర్తి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని, సాధారణ ప్రసవాలను పెంచాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. అలాగే శిశుమరణాల సంభవించకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజలకు ఎప్పటికప్పుడు వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. శుక్రవారం ఆమె తిప్పర్తి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏఎన్ సి రిజిస్టర్, ఓ పి రిజిస్టర్, హై రిస్క్ రిజిస్టర్ లను పరిశీలించారు. కాగా పి హెచ్ సి లో శుక్రవారం వరకు 40 ఎఎన్ సి లు అయినట్టు పీహెచ్ సి వైద్యాధికారి ఏం ప్రదీప్ బాబు జిల్లా కలెక్టర్ కు వివరించారు. సాధారణ ప్రసవాలపై జిల్లా కలెక్టర్ వివరాలు తెలుసుకున్న సందర్భంలో పీహెచ్ సిలో గతనెల ఒక డెలివరీ చేయడం జరిగిందని డాక్టర్ తెలపగా, ప్రసవాల సంఖ్య పెంచాలని, సాధారణ ప్రసవాలు చేయాలని అన్నారు. శిశు మరణాలు సంభవించ కుండా ముందుగానే తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. నూతనంగా మనం చేపట్టిన ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రం సమావేశం మందిరం నిర్మాణ పనులపై జిల్లా కలెక్టర్ ఆరా తీయగా, మీటింగ్ హాల్ నిర్మాణం పూర్తయి ప్రారంభానికి సిద్ధంగా ఉందని వైద్యాధికారి జిల్లా కలెక్టర్ కు తెలిపారు. ఆసుపత్రి సేవల పట్ల ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. మరో వైద్యాధికారి డాక్టర్ మమత, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ తిప్పర్తికి నూతనంగా మంజూరైన జూనియర్ కళాశాల నిర్మాణానికై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్థలాన్ని పరిశీలించారు.


## ముస్లిం జేపీసీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో విమాన మృతులకు నివాళులు



**కోదాడ టౌన్, జూన్ 13 (ప్రజా జ్యోతి):** అహ్మదాబాద్ లో జరిగిన విమాన ప్రమాదంలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ముస్లిం జేఏసీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పట్టణంలోని హుజూర్నగర్ రోడ్ లో అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జమైతే ఉలేమా జిల్లా అధ్యక్షులు మౌలానా అబ్దుల్ ఖాదీర్ రషాది , సామాజిక కార్యకర్త గుండెపంగు రమేష్ , జమా తే ఇస్లామీ హింద్ కోదాడ అధ్యక్షులు ఖాజా మియా, లెక్చరర్ ఇస్మాయిల్ , మౌలాన హామీద్ ,గంధం పాండు,మైనారిటీ నాయకులు ఎస్దాని, బాజాన్ ,అలీ, ఖాసిం ,బాబా, , గులాం సుభాని,డాక్టర్ ఇక్బాల్ కోదాడ పట్టణ ముస్లిం జేఏసీ ఇతర ప్రజ సంఘాల వారు పాల్గొన్నారు.

## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్, కుటుంబానికి కొండంత ధీమా,

### ఖమ్మం డివిజనల్ మేనేజర్ రాజబోయిన భరత్ కుమార్




**మునగల జూన్ 13 (ప్రజా జ్యోతి):-** శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ లో జీవితభీమా పాలసీ తీసుకోవడం వల్ల ప్రతి కుటుంబానికి కొండంత ధీమ ఉంటుందని డివిజనల్ మేనేజర్ రాజబోయిన భరత్ కుమార్ అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా, మునగాల మండల పరిధిలోని కలకోవ గ్రామానికి చెందిన బెల్లంకొండ నాగేశ్వర రావు రెండు సంవత్సరముల క్రితం శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ లో 21803/- రూపాయల పాలసీ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ మండవ నరేష్ డెవలప్మెంట్ ఆఫీసర్ మండవ నాగేశ్వర రావు వద్ద పాలసీ తీసుకోవడం జరిగింది, దురదృష్టిల శాత్తు ఇటీవల అనగా గత సెప్టెంబర్ 10 వ తారీఖు 2024న అనారోగ్య కారణంతో మరణించడంతో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారు వారి యొక్క భార్య అయిన నామిని బెల్లంకొండ కవిత కి 4,17,024/- రూపాయల చెక్కును వరంగల్ జోనల్ మేనేజర్ గంగుల సతీష్ కుమార్(డీజీఎం) ఆధ్వర్యంలో అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క కుటుంబం పాలసీలను కలిగి ఉండడంతో కుటుంబ సభ్యులకు అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు కుటుంబానికి భరోసాను కల్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ బ్రాంచి మేనేజర్ కుంభం నర్సింహ రావు గారు మరియు బ్రాంచిఎగ్జిక్యూటివ్స్ పనసరరఘు , గోదేశ గౌతమ్, గండమల్ల యల్లయ్య, గుంజ నవీన్, పొనుగోటి వీరాంజనేయులు, బాణుతు వినోద్ , డివోలు సాధె నాగేశ్వర రావు, వేముల రాజు, షేక్ హుస్సైన్, చింతల నాగేశ్వర రావు, కన్ని బోయిన నర్సింహారావు, షేక్ యాసిన పాషా, సేల్స్ ఆఫీసర్స్ మునుకుంట్ల నాగయ్య, వీరాచారి, బుర్రి సతీష్ సేల్స్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

# బిక్షపతి చేతుల మీదుగా చిన్నారులకు ఘనంగా అక్షరాభ్యాసం






**మునుగోడు: జూన్,13, (ప్రజా జ్యోతి )న్యూస్..** మండల కేంద్రంలోని గవర్నమెంట్ ప్రైమరీ స్కూల్ లో ఈ రోజు వరకు 1 వ తరగతి లో జాయిన్ అయిన నూతన విద్యార్థులకు నల్లగొండ బొల్లారం బిక్షపతి గారి చేతుల మీదుగా అంగ రంగ వైభవంగా చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ సుంకరి భిక్షం గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు విద్యార్థుల తల్లితండ్రులు,గ్రామ పెద్దలు హాజరయ్యి గ్రామం లోని విద్యార్థులు అందరూ మీ పాఠశాల లోనే జాయిన్ చేస్తామని, ఈ పాఠశాలలో ఉత్తమ ఇంగ్లీష్ విద్యను అందిస్తున్నారు అని వారు ఈ సందర్భముగా పాఠశాల విద్యలో ఎంతో ముందుకు వెళ్తుంది అని, ఈ పాఠశాలలో చదువుతున్న వారికి గురుకులాలు సీట్లు వస్తున్నాయ్ అని ,ఈ స్కూల్ లో మంచి టీచర్స్ ఇంగ్లీష్ మాట్లాడే విధంగా విద్యార్థులు తీర్చిదిద్దుతారని చిన్నారులకు ఉదయం పోషకాహారం జావా మధ్యాహ్నం భోజనం తో పాటు ఎగ్గ పిల్లల్ని ప్రైవేట్ స్కూల్లో ఇలాంటివి ఏమీ ఉండవని డబ్బులు వసూలు తప్ప పిల్లల ఎడ్యుకేషన్ గురించి ఏమాత్రం ఆలోచించారని ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజల విశ్వాసాన్ని పొందిన గారు మరియు స్టాఫ్ అదృష్ట వంతులని వారు కొని యాడారు. అందరూ కూడా ఈ సారి ప్రైమరీ స్కూల్లో లోనే జాయిన్ చేయిస్తాం అని పేరెంట్స్ అందరూ హామీ ఇచ్చినందుకు వారికి శుభాకాంక్షలు తెలియ చేశారు అంజయ్య గారు మాట్లాడుతూ మా ఉన్నత పాఠశాల కూడా ఈ సారి క్రమశిక్షణ తో కూడిన మంచి విద్యను అందిస్తామని ఈ సారి హైస్కూల్ విద్యార్థులు అందరినీ మా పాఠశాలకు పంపమని తల్లి తండ్రులను కోరారు.ఇంకా ఈ కార్యక్రమం లో పాఠశాల చైర్మెన్ శాహద గారు , మునుగోడు మండల ప్రధాన కార్యదర్శి మేకల అన్నపు రెడ్డి గారు పాఠశాల బృందం జయశ్రీ ,అపర్ణ,,భవాని,గారు,నవ్య ,లక్ష్మీ ప్రసన్న, సబిత,తదితరులు పాల్గొన్నారు.

## ఫలించిన చర్చలు రెడ్డీస్ ల్యాబ్ కార్మికులకు వేతనం పెంపు



**మిర్యాలగూడ, జూన్ 13,(ప్రజాజ్యోతి):** కార్మికుల సంక్షేమం కోసం సిఐటియు రాజీలేని పోరాటాలునిర్వహిస్తుందని దానిలో భాగంగానే డాక్టర్ రెడ్డీస్ లేబరేటరీ యూనిట్ ఫైవ్ పెద్దదేవులపల్లిలో పర్మినెంట్ కార్మికులకు ఉన్న వేతనం పైన 13,030 రూపాయలు పెంచుతూ అగ్రిమెంట్ చేయడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. హైదరాబాదులో జెసిఎల్ సమక్షంలో అగ్రిమెంట్ జరిపి పరస్పర ఒప్పంద పత్రాలు తీసుకోవడంజరిగిందన్నారు యూనిట్ ఫైవ్ యాజమాన్యం కృష్ణారావు, వంశీకృష్ణ,అంజయ్య చర్చలలో పాల్గొన్నారని, చర్చలు సఫలమైనట్లు తెలిపారు.యాజమాన్యాలు కార్మికుల హక్కులను, విధులను గుర్తిస్తే ఎంతటి విజయాలైనసాధించవచ్చున్నారు.జులై 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు ప్రజలు ప్రజాస్వామ్యవాదులు పెద్ద ఎత్తున హాజరై సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు అవుతా సైదులు, యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఏ శ్రీను,ఎస్ ,ప్రసాద్,సింగం సైదులు తదితరులున్నారు.

## వరుస దొంగతనాలతో బెంబేలెత్తుతున్న మండల ప్రజలు.

**-పెట్రోలింగ్ నిర్వహించాలని పోలీసులను కోరుకుంటున్న మండల ప్రజలు.**
**-పోలీస్ స్టేషన్ కు కూతవేటు దూరంలో బైక్ చోరీ.**



**మునగాల జూన్ 13 (ప్రజా జ్యోతి):-** మునగాల మండల కేంద్రంలో వరుసగా రెండు బైకులు దొంగతనానికి గురి కావడంతో మండల ప్రజలు బెంబేలెత్తుతున్నారు. వారం రోజుల క్రితం మండల కేంద్రంలోని రెడ్డి నగర్లో వెంకటరెడ్డి తన ఇంటి ముందు నిలిపించిన బైక్ను రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనం చేశారు. వెంటనే గత మంగళవారం రాత్రి జాతీయ రహదారి ప్రక్కన పోలీస్ స్టేషన్ను కూతవేటు దూరంలో ఓ కిరాణా దుకాణం ఎదుట నిలిపించిన బుల్లెట్టు వాహనం చోరీకి గురి కావడంతో, పోలీస్ స్టేషన్ కు కొత్తవేటు దూరంలోనే దొంగతనం జరగడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. పోలీసులు రాత్రి వేళల్లో పెట్రోలింగ్ నిర్వహించాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## సీఎంఆర్ చెక్కులు అందజేసిన శాసన మండలి చైర్మన్



**చిట్యాల జూన్ 13 (ప్రజాజ్యోతి)** సీఎం సహాయనిధి పథకం నిరుపేదలకు అండగా నిలుస్తుందని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన ఎండి జహంగీర్ 60వేలు,పంతంగి నిర్మల 36వేలు,సుంకరి చొక్కాయ్య 12వేలు,లకి మంజూరైన సీఎంఆర్ పంపిణీ చేసి మాట్లాడారు. నిరుపేదలకు సీఎంఆర్ సహాయకంగా ఉపయోగపడుతుందని అత్యవసర పరిస్థితుల్లో సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో చిట్యాల మార్కెట్ డైరెక్టర్ కోనేటి యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షులు చెరుకు సైదులు,మాజీ ఎంపిటిసి పోలగోని స్వామి,సోషల్ మీడియా ఇంచార్జీ పట్ల జనార్ధన్, జనపాల శ్రీను, పాకాల దినేష్, కురుపటి లింగయ్య ,మర్రి రమేష్, అనంతుల శంకర్, జనపాల రాము మరియు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సంఘాల సమ్మెకు సంపూర్ణ మద్దతు

**దూళిపాల ధనుంజయ నాయుడు వెల్లడి**



**పెన్ పహాడ్ మండలం జూన్ 13 (ప్రజాజ్యోతి): జూలై 9న** దేశవ్యాప్తంగా జరిగే కార్మిక సంఘాల సమ్మెకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం తమ సంపూర్ణ మద్దతు ఇస్తుందని ఆ సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయ నాయుడు వెల్లడించారు.శుక్రవారం ఆయన పెన్ పహాడ్ మండలం కేంద్రంలో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో,కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మార్చి యాజమాన్యాలకు అనుకూలంగా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న నాలుగు లేబర్ కోడ్ లను వ్యతిరేకిస్తూ జూలై 9వ తేదీన దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని, బిజెపి ప్రభుత్వం తీసుకెళ్లే పద్ధతులు రాజ్యాంగాన్ని మార్చి మనుధర్మ శాస్త్రాలను మార్చే ప్రయత్నం చేస్తున్నదని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను కార్పొరేట్ అనుకూల మతోన్మాద చర్యలను పెంచి పోషిస్తుందని కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు అసోసియేషన్లు జులై 9వ తేదీన సార్వత్రిక సమ్మెచేయాలని ఈ సమ్మెకు సంయుక్త కిసాన్ మోర్చా తన సంపూర్ణ మద్దతు ప్రకటించినది తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల సంఘం, నిరుద్యోగ యువత, మతోన్మాదాన్ని వ్యతిరేకించే అభ్యుదయవాదులు కవులు కళాకారులు జూలై9వ తేదీన జరిపే సమ్మెకు సమాయత్తం కావాలని ఆయన కోరారు

## పెంచిన బస్ పాస్ చార్జీలు తగ్గించాలి

**బి ఆర్ ఎస్ యువజన నాయకుడు సతీష్**



**పాలక వీడు, జూన్ 13(ప్రజా జ్యోతి):** బస్సు పాస్ చార్జీలను పెంచడం అంటే విద్యార్థులను చదువులకు దూరం చేయడమే అని బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు పెరుమల్ల సతీష్ అన్నారు శుక్రవారం వారం రోజు పాలకీడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒకపక్క ఫ్రీ బస్సు ఇస్తున్నాము అని చెప్పి, మరోపక్క విపరీతమైన బస్ పాస్ చార్జీలను పెంచడం చాలా దుర్మార్గం అని అన్నారు. విద్యార్థులు చదువుకోవడానికి పాఠశాలకు, కళాశాలలకు వెళ్లే సమయంలో విద్యార్థులు బస్ పాస్ చార్జీలు పెంచడం చాలా దుర్మార్గం అని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో ఫ్రీ బస్ పేరు తోటి కాంగ్రెస్ పార్టీ నాయకులు సామాన్య ప్రజల కష్టాన్ని దోచుక తింటున్నారు అని అన్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ ఎండీ సర్జనార్ బస్ పాస్ చార్జీలను పెంచే నిర్ణయం ఏదైతే ఉందో తిరిగి వెంటనే ఉపసంహరించుకోవాలని హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో కొండల్, నాగేశ్వరరావు, హరి నాయక్, రమేష్ ,హనుమంతు, వీరబాబు, మహేష్ ,శేఖర్, మధు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు వ్యవసాయం ద్వారా సాధారణ పంటలు కాకుండా ఉద్యాన,





వాణిజ్య పంటలను సాగు చేయాలి

**జిల్లాలో విభిన్న పంటలను పండించి అధిక ఆదాయం ఆర్జిస్తున్న రైతుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతుండడం పట్ల సంతోషం వ్యక్తం**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**తిప్పర్తి మండలం, అంతాయ గూడెం లో రైతు కమలాకర్ రెడ్డి సాగు చేస్తున్న "అంజీర" తోటను పరిశీలన**

**నల్గొండ జూన్ 13(ప్రజాజ్యోతి ప్రతినిధి):** రైతులు వ్యవసాయం ద్వారా మంచి లాభాలు సంపాదించేందుకు ఎప్పుడూ పండించే సాధారణ పంటలు కాకుండా, ఉద్యాన, వాణిజ్య పంటలను సాగు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. ఈ పంటల వల్ల అధిక దిగుబడి, ఆదాయం వస్తుందని అన్నారు. ముఖ్యంగా ఇటీవలి కాలంలో పలువురు రైతులు వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేస్తూ మంచి లాభాలను పొందుతున్నారని, నల్గొండ జిల్లాలో విభిన్న పంటలను పండించి అధిక ఆదాయం ఆర్జిస్తున్న రైతుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుండడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా, తిప్పర్తి మండలం, అంతాయ గూడెం లో రైతు కమలాకర్ రెడ్డి సాగు చేస్తున్న "అంజీర" తోటను పరిశీలించారు. అంజీర ఎన్ని ఎకరాలలో సాగు చేస్తున్నారని.....? పండిన పంటను ఎక్కడ అమ్ముతున్నారని....? మార్కెట్ ఉందా.....? నీటి సౌకర్యం ఉందా.....? ఫామ్ పాండు ఏమైనా నిర్మించుకున్నారా.....? బ్రాండింగ్, మార్కెటింగ్, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. తొమ్మిది ఎకరాలలో అంజీర సాగు చేశామని, ప్రస్తుతం ఇది మొదటి పంట అని,15 నెలలు అవుతున్నదని, ఈ జనవరి నుండి దిగుబడి మొదలయిందని, ఒక ఎకరాకు రెండు లక్షల రూపాయల వరకు పెట్టుబడి పెట్టడం జరిగిందని, డ్రిప్ పద్ధతిలో నీళ్లు అందిస్తున్నామని, ప్రస్తుతం ఎకరాకు నాలుగు టన్నుల దిగుబడి వస్తున్నదని, సరాసరి ఎకరాకు లక్ష ఇరవై వేల రూపాయల లాభం వస్తున్నదని స్థానిక మార్కెట్ తోపాటు, చెన్నై, బెంగళూరు వంటి పట్టణాలకు పంపిస్తున్నామని, గతంలో వాటర్ మిలన్, బొప్పాయి, వంకాయ వంటి పంటలు పండించడం జరిగిందని, ఇప్పుడు వాటికి బదులుగా అంజీర తోటను పెంచుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంజీర కు బ్రాండింగ్ చేసేందుకు గల అవకాశాలను పరిశీలించాలని అలాగే మార్కెటింగ్ లో సహాయం చేసే అంశం, స్థానిక స్వయం సహాయక మహిళా సంఘాల సహకారంతో వీలైతే ఒక రైతు ఉత్పత్తి కేంద్రాన్ని స్థాపించి దాని ద్వారా మార్కెటింగ్ కు చర్యలు తీసుకోవాలని ప్యాకింగ్ హౌస్ కు ఆర్థిక సహాయం అందించే విషయం పరిశీలించాలని ఉద్యాన శాఖ అధికారి అనంతరెడ్డిని ఆదేశించారు. జిల్లాలో అంజీర తోపాటు, ఇతర ఉద్యాన పంటలు, పప్పుధాన్యాలు పండిస్తున్న రైతుల పంటలకు బ్రాండింగ్ కల్పించే విషయమై ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపించాలని, స్వయం సహాయక బృందాలతో అనుసంధానం చేసుకుని రైతులకు మంచి ధర వచ్చేలా, మార్కెటింగ్ లభించే విధంగా లేబులింగ్ చేసి పంపించేలా ఉన్న అవకాశాలు అన్నింటిని పరిశీలించాల్సిందిగా ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతు కమలాకర్ రెడ్డి సుగుణమ్మ దంపతులను శాలువాతో సన్మానించారు. వారు పండిస్తున్న అంజీర తోట బాగుందని, వీరిని చూసి ఇతర రైతులు కూడా ముందుకు రావాలని ఉద్యాన శాఖ ద్వారా డ్రిప్, మొక్కలకు సబ్సిడీపై ఆర్థిక సహాయం అందించేందుకు అవకాశాలు ఉన్నాయని, వీటిని రైతులలు సద్వినియోగం చేసుకొనిఉద్యాన, వాణిజ్య పంటల వైపు దృష్టి సారించాలని ,వీటి ద్వారా ఎక్కువ ఆదాయం పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానశాఖ అధికారి అనంత రెడ్డి, తహసిల్దార్ పరశురాం, ఇతర అధికారులు, తదితరులు ఉన్నారు.

# భూ భారతి తో రైతుల సమస్యలు పరిష్కారం

**:-ఆర్డీవో సూర్యనారాయణ.**

**మునగాల జూన్ 13 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టంపై మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మునగాల తాసిల్దార్ రామకృష్ణారెడ్డి తెలిపారు. అందరూ భాగంగానే శుక్రవారం మాధవరం గ్రామంలో భూభారతిపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ భూభారతి చట్టం ద్వారా రైతుల యొక్క సమస్యలు తీర్చడానికి ప్రభుత్వం ఈ చక్కటి అవకాశాన్ని కల్పించిందని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ యొక్క భూ సమస్యలు పరిష్కరించుకోవడానికి అవగాహన సదస్సులలో రైతులు అర్జీ చేసుకోవాలని తెలిపారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న



సూర్యనారాయణ ను మరియు తాసిల్దార్ రామకృష్ణారెడ్డిని అదేవిధంగా ఆర్ఐ రామారావును గ్రామ నాయకులు శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ ,కార్యదర్శి, గ్రామ నాయకులు ,ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

## కొత్తగా పట్టాదారు పాసుబుక్ వచ్చిన రైతులు రైతు భరోసా కొరకు దరఖాస్తు చేసుకోవాలి.

**-వ్యవసాయ విస్తరణ అధికారి బుంగరాజు**

**మునగాల జూన్ 13 (ప్రజా జ్యోతి):-**ఈ వానాకాలం సీజన్ కి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే పంట పెట్టుబడి సహాయ పథకం అయిన రైతు భరోసా పథకానికి కొత్త రైతులు అనగా తేదీ 05/06/2025 వరకు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు వచ్చిన రైతులు మరియు గతంలో పట్టాదారు పాస్ పుస్తకం వచ్చి ఉండి ఇప్పటివరకు దరఖాస్తు చేయని రైతులు ఎవరైనా ఉంటే వారు ఈ రైతు భరోసా పథకం కోసం సోమవారం 16/06/2025 నాడు రైతు వేదిక మునగాల కు వచ్చి దరఖాస్తు చేసుకోగలరు. గతంలో రైతుబంధు/ రైతు భరోసా పథకం పొందుతున్న రైతులు ఎవరైనా వారి బ్యాంక్ అకౌంట్ మార్చుకోవాలి అనుకుంటే మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి లేకపోతే మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదు.రైతు భరోసా దరఖాస్తు చేయడం కోసం 1. పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ లేదా రెవిన్యూ శాఖ నుండి ఇచ్చిన నమూనా పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ 2. రైతు ఆధార్ కార్డు జిరాక్స్ 3. బ్యాంక్ ఎకౌంటు జిరాక్స్ ఈ అవకాశం ఈనెల 20వ తారీకు వరకు ఉంటుందని ఆయన తెలిపారు.

## ధోబిగాట్లను ఏర్పాటు చేయాలి



**చిట్యాల జూన్ 13(ప్రజా జ్యోతి)బీ** పెండింగ్ లో ఉన్న మోడ్రన్ దోబిగాట్లను ప్రభుత్వం వెంటనే నిర్మించాలని రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు చెరుకు పెద్దులు డిమాండ్ చేశారు .చిట్యాల మండల కేంద్రంలో శుక్రవారం నాడు సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 17 వ తేదీ న చేపట్టే ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. రజక వృత్తిదారులకు ప్రభుత్వం ఇచ్చే ఉచిత కరెంటు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. వృత్తిదారులకు కరెంటు వాళ్ళ వేధింపులను అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఐతరాజు యాదయ్య, మండల నాయకులు అక్కెనపల్లి నాగయ్య, పాలమాకుల అర్జున్ ,నలపరాజు శేఖర్, రాములు, శేఖర్ ,వెంకటయ్య, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు..

## చిట్యాల లయన్స్ క్లబ్ ప్రమాణస్వీకారం





**చిట్యాల జూన్ 13(ప్రజా జ్యోతి)బీ** చిట్యాల పట్టణంలో శుక్రవారం నాడు లయన్స్ క్లబ్ చిట్యాల ప్రమాణస్వీకారం శ్రీ బాలా లక్ష్మీనరసింహస్వామి గార్డెన్స్ నందు లైయన్స్ క్లబ్ అధ్యక్షులు జనగాం రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిఎంజెఎఫ్ యారాల ప్రభాకర్ రెడ్డి, గోలి అమరేందర్ రెడ్డి,పిఎంజెఎఫ్ రేపాల మదన్మోహన్ హాజరయ్యారు అనంతరం మాట్లాడుతు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ క్లబ్ అభివృద్ధికి పాటుపడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రేగులగడ్డ నరసింహ,ట్రెజరర్ కొల్లోజు శ్రీకాంత్,పాటి మాధవరెడ్డి పందిరి రమేష్,కంభంపాటి సతీష్, రంగ వెంకన్న,తదితరులు పాల్గొన్నారు

# మనిషి ఆరోగ్యంగా జీవించడానికి యోగా చాలా ముఖ్యం







మండల వైద్య అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్

**మఠంపల్లి జూన్ 13 ప్రజా జ్యోతి** అంతర్జాతీయ యోగ దినోత్సవ దశమ వార్షికోత్సవ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం మఠంపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో యోగ అవగాహన మరియు యోగ ఆసనాలు సాధన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యోగ మాస్టర్ నరసింహ రెడ్డి మాట్లాడుతూ మనిషి ఆరోగ్యం గా యోగ యొక్క ప్రాధాన్యత వివరించారు. మండల వైద్యాధికారి డా" సుధాకర్ నాయక్ మాట్లాడుతూ యోగ నేటి తరానికి ఎంతో ఉపయోగకరం అని, అందరూ యోగ సాధన చెయడం ద్వారా జీవితంలో ఆనందం గా ఉండొచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ మెడికల్ ఆఫీసర్ డా"శ్రావ్య, యోగ మాస్టర్ రామానుజ, పిహెచ్, హెచ్ఈఓ, సూపర్వైజర్ లు, ఏం ఎల్ హెచ్ పి లు, ఏ ఎన్ ఎం లు, ఆశ కార్యకర్తలు, పేషంట్స్ మరియు గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

# సామాన్యుడిలా వెడలి... సమస్యలు తెలుసుకుని...!






ప్రజలతో మమేకమైన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

**మిర్యాలగూడ, జూన్ 13,( ప్రజాజ్యోతి ):** ప్రజలు ఆదరించి పట్టం కట్టినా.. తానెప్పుడూ సామాన్యుడినే.. ప్రజాసేవలో వారితో మమేకం కావడం తనకిష్టమంటూ.. నిరూపిస్తూనే ఉన్నాడు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్). బారులు తీరిన కాన్వాయ్... గన్ మెన్ ల హడావుడి.. మంది మార్బలం లేకుండా.. తెలతెలవారుతుండగానే ప్రజలు పరిశుద్ధ కార్మికుల సమస్యలు తెలుసుకోవడంలో ఆయన ముందుంటాడు... శుక్రవారం వర్షం కురవడంతో..రాత్రి సమయంలో రెడ్డి కాలనీలో పలు వీధుల వెంట పర్యటిస్తూ సమస్యలను దగ్గరుండి పరిశీలించారు. చాయ్ కొట్టు వద్ద సామాన్య ప్రజలతో కలిసి టీ తాగి... వారి సమస్యలను తెలుసుకొని త్వరలోనే పరిష్కరిస్తానని హామీలు ఇచ్చుకుంటూ ముందుకు కదిలారు. ఎమ్మెల్యే స్వయంగా వచ్చి సమస్యలు తెలుసుకోవడం పట్ల పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి కుంటుపడిన విద్యా వ్యవస్థ

**హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి రాష్ట్రంలో వ్యవసాయం మాత్రమే కాదు విద్యా వ్యవస్థ కూడా కుంటుపడిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (ఖఫీ) విమర్శించారు. వ్యవసాయ రంగం పట్ల నిబద్ధత లేదని, విద్యావ్యవస్థ పట్ల బాధ్యత లేదని మండిపడ్డారు. వానాకాలం సీజన్ మొదలవుతున్నా రైతుభరోసా అమలు విషయంలో ప్రణాళిక లేదని దుయ్యబట్టారు. పాఠశాలలు ప్రారంభమైనా పాలకులు నిర్లక్ష్యం వీడడం లేదని చెప్పారు. అరకొర రుణమాఫీ, ఆచూకీ లేని రైతు భరోసా, అందని రైతుబీమా, ప్రాజెక్టులు పడావు పడ్డాయని విమర్శించారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో పండగలా మారిన వ్యవసాయం, ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో తిరోగమనం వైపు పయనిస్తోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. వెయ్యికిపైగా సంక్షేమ గురుకులాల ఏర్పాటుతో ఎవరెస్టు శిఖరం అధిరోహించిన తెలంగాణ విద్యావ్యవస్థ ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో అవస్థలు ఎదుర్కొంటున్నదని చెప్పారు.

## ఈ నెల 18 నుంచి సీపీగెట్ రిజిస్ట్రేషన్లు

**హైదరాబాద్, :** రాష్ట్రంలో పోస్ట్ గ్రాడ్యుయేట్ (పీజీ) కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే కామన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రెన్స్ టెస్ట్ (సీపీగెట్) 2025 నోటిఫికేషన్ బుధవారం విడుదల కానుంది. మధ్యాహ్నం 3: 30 గంటలకు ఉన్నతవిద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వుడిత్యాల బాలకిష్టారెడ్డి, ఓయూ వీసీ ప్రొఫెసర్ ఎం కుమార్ తదితరులు ఈ నోటిఫికేషన్ను విడుదల చేస్తారు. ఎంఏ, ఎమ్మెస్సీ, ఎంకాం వంటి కోర్సుల్లోని సీట్లను సీపీగెట్ ద్వారా భర్తీచేస్తున్న విషయం తెలిసిందే. ఈ సారి కూడా సీపీగెట్ నిర్వహణ బాధ్యతలను ఉస్మానియా యూనివర్సిటీకే అప్పగించారు. ప్రొఫెసర్ ఐ పాండు రంగారెడ్డి సీపీగెట్ కన్వీనర్గా నియమితులయ్యారు.

**మూడు విడతల్లో..** పీజీ కోర్సుల్లోని సీట్లను ఈ సారి మూడు విడతల్లో భర్తీచేస్తారు. మొదటి విడత రిజిస్ట్రేషన్లు ఈ నెల 18 నుంచి ప్రారంభం కానున్నాయి. అదే రోజు సీపీగెట్కు సంబంధించిన ఇన్ఫర్మేషన్ బ్రోచర్ను సైతం అధికారులు విడుదల చేస్తారు. ఇది వరకు వికలాంగులకు 30 సీట్లకు ఒక సీటును కేటాయించే వారు. కానిప్పుడు ఐదు శాతం రిజర్వేషన్ను వర్తింపజేయనున్నారు.

## గ్రామీణ ప్రాంతాలలో పట్టణ ప్రాంతాలలో ప్రజలకు మంచినీరు కోసం పబ్లిక్ నల్లాలు బోరింగ్ లు వేయించి ప్రజల దాహార్తిని తీర్చాలి.



– బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్

**మునగాల జూన్ 13 (ప్రజా జ్యోతి):** భారత దేశంలో మంచినీటిని కొనుక్కోవలసిన దుస్థితికి దేశం దిగజారిందని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం నాడు మునగాల ఎంపీడీవో రమేష్ దీన్ దయల్ కి డిమాండ్లతో కూడిన వినపత్రం సమర్పించి, మాట్లాడుతూ మతిస్థిమితం లేని వారు, పేద ప్రజలు డబ్బులు లేక మంచి నీళ్లు కొనుక్కోలేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా మిషన్ భగీరథ ఆధ్వర్యంలో పబ్లిక్ ప్రాంతాలలో పబ్లిక్ నల్లాలు పెట్టించి ప్రజల దాహార్తిని తీర్చాలని అలాగే బోరింగులు కూడా వేయించి మంచినీటి వసతిని కల్పించాలని అన్నారు. ఇలా చేయడం వల్ల పక్షులకు కూడా కొంతమేరకు ఉపశమనం దొరుకుతుందని అన్నారు. ఇప్పటికైనా అధికారం యంత్రాంగం నిర్ణయం తీసుకొని పబ్లిక్ నల్లాలు, బోరింగుల వేయించడం మీద దృష్టి పెట్టి ప్రజల దాహార్తిని తీర్చాలని ఆయన ఎంపీడీవోను కోరారు.

## ఒడిలో కూర్చోబెట్టి... ఓనమాలు దిద్దించిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్...!

సామూహిక అక్షరాభ్యాసంలో...పుస్తకాలు, యూనిఫామ్స్ అందజేత



**మిర్యాలగూడ, జూన్ 13,( ప్రజాజ్యోతి ):** ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని షాబు నగర్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో అధికారులతో స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) పాల్గొన్నారు. సామూహిక అక్షరాభ్యాసంలో భాగంగా కొద్దిసేపు ఉపాధ్యాయుడిగా మారిన ఎమ్మెల్యే చిన్నారులను ఒడిలో కూర్చోబెట్టుకుని వారి చేత ఓనమాలు దిద్దించారు. విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు,నోట్ బుక్ లు, యూనిఫామ్స్ అందజేశారు. అనంతరం మాజీ కౌన్సిలర్ బంటు లక్ష్మీనారాయణ సహకారంతో పాఠశాల కు ఏర్పాటు చేయనున్న ప్రహరీ గోడ నిర్మాణానికి ఎమ్మెల్యే బిఎల్ఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ బడులను,విద్యను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం నుండి వచ్చే నిధులతో పాటు దాతల సహకారంతో పాఠశాలల అభివృద్ధి కొరకు కృషి చేస్తానన్నారు. స్వచ్ఛంద సంస్థలు రైస్ మిల్లర్స్ పాఠశాలల అభివృద్ధి కొరకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి లావూరి బాలు, హెడ్మాస్టర్ వీరయ్య, ఉపాధ్యాయులు మంగమ్మ,హరి, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, తాజా మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, బాసాని గిరి, మేకల శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## రెవిన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం**

**నిడమనూరు, జూన్ 13(ప్రజాజ్యోతి):** భూ భారతి చట్టం-2025 లో రెవిన్యూ సదస్సు రైతులు సద్వినియోగం చేసుకోవాలని నిడమానూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం , నిడమానూరు తహశీల్దార్ జంగాల కృష్ణయ్య లు పేర్కోన్నారు.శుక్రవారం మండలంలోని రేగులగడ్డ గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో నిడమానూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం ,నిడమానూరు తహశీల్దార్ జంగాల కృష్ణయ్య,లు మాట్లాడుతూ ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం -2025 తీసుకొచ్చిందని తెలిపారు. అదేవిధంగా చట్టంలోని పలు అంశాలను రైతులకు వివరించారు.రేగులగడ్డ గ్రామానికి చెందిన రైతులు పలు సమస్యలపై 125 దరఖాస్తులు అందించారు. ఇందులో మిస్సింగ్ సర్వే నెంబర్ 17, పెండింగ్ మ్యుటేషన్- 0, డిఎస్ పెండింగ్ -0, విస్తీర్ణం సవరణ 16, భూమి స్వభావం 0 ,ఆధార్ చేంజ్ 2, పివోబి రిమూవల్ - 1,అసైన్ మెంట్ -18, ,ఇనాం- 0, ఫౌతి 5,ఇతర దరఖాస్తులు -66లు అందాయి. ఈకార్యక్రమంలో పిసిసి డెలికేట్ మెంబర్ ముంగిశివమారయ్య, కోండాశ్రీనివాస్ రెడ్డి, జంగిలి రామయ్య, నిడమనూరు డిటి మల్లికార్జున్, ఆర్ ఐ లు సందీప్, రాజిరెడ్డి , సీనియర్ అసిస్టెంట్ టివి మోహన్ కృష్ణ, జూనియర్ అసిస్టెంట్ హఫీజ్,బి సైదులు, జే.ఈశ్వర్ ,బి. ఆంజనేయులు, సిహెచ్ జనార్ధన్, అనిల్,రెవిన్యూ సిబ్బంది, రైతులు, తదితరులు, పాల్గొన్నారు.

## సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం



**చందూరు జూన్ 13 (ప్రజా జ్యోతి):** చందూరు మండలం పరిధిలోని ధోనిపాముల గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం లో భాగంగా మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నూతనంగా చేరిన విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు జి సులోచన, గ్రామ విలేజ్ సెక్రటరీ అశోక్ రెడ్డి, ఉపాధ్యాయులు ఝాన్సీరాణి, అనిత, రజిత, అంగన్వాడి ఉపాధ్యాయులు తారక, నాగలక్ష్మి, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు, పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## సికింద్రాబాద్‌లో తెలంగాణా అమర వీరుల స్మారక స్థూపాన్ని నెలకొల్పాలి

**తెలంగాణా ఉద్యమకారుల సమితీ ఛైర్మన్ బండి రమేష్**

**సికింద్రాబాద్ :** సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో తెలంగాణా అమర వీరుల స్మారక స్థూపాన్ని నెలకొల్పేందుకు ప్రభుత్వ పరంగా ఏర్పాట్లు జరపాలని తెలంగాణా ఉద్యమకారుల సమితీ ఛైర్మన్ బండి రమేష్ సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సీతాఫలమండీ లోని ఎం.ఎల్.ఏ. క్యాంపు కార్యాలయంలో ఓ వినతి పత్రాన్ని పద్మారావు గౌడ్ కు అందించారు.

## లోక్ అదాలత్ ద్వార సత్వర న్యాయం జరుగుతుంది

**వనపర్తి :** వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవితకాలం కొనసాగుతాయి...ఒకవేళ ఇంతటితో కలిసుంటామని ఒక నిర్ణయానికి వస్తే అప్పుడే సమసిపోతాయని, జిల్లాలో వివిధ రకాల రాజీపడదగు కేసులు కక్షిదారులకు రాజీమార్గమే రాజమార్గమని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో జూన్ 14.06.2025 వ తారీఖు వరకు వనపర్తి జిల్లా కోర్టులలో "నేషనల్ లోక్ అదాలత్" సందర్భంగా కక్షిదారులకు పోలీసులు అందుబాటులో ఉంటారని తెలిపారు. మీకు తెలిసిన వాళ్లపై ఏమైనా కేసులు ఉంటే వాటిని రాజీ చేసుకొని కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసులను పూర్తిగా క్లోజ్ చేయడం జరుగుతుందని అన్నారు. యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు, చీటింగ్ కేసులు, వివాహబంధానికి సంబంధించిన కేసులు, చిన్న చిన్న దొంగతనం కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు మరియు ఇతర రాజీ పడదగు కేసులలో ఈ నేషనల్ లోక్ అదాలత్ లో రాజీ చేసుకుని క్లోజ్ చేసుకోవచ్చని ఎస్పీ అన్నారు. కాబట్టి ఈ అవకాశాన్ని కేసులలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరని కోరారు. దీనికోసం ఫిర్యాదుదారుడు మరియు నేరస్తులు అందరూ తమ యొక్క ఆధార్ కార్డు తీసుకుని సంబంధిత కోర్ట్ ప్రదేశంలో హాజరుకావాలని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ లో జిల్లావ్యాప్తంగా బాధితులకు మంచి అవకాశమని, సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# దొంగలు దొంగలు కలిశారు దొంగ పిర్యాదులు చేశారు

**తప్పుడు పిర్యాదులు చేయించిన వారిపై పరువు నష్టం దావా తప్పదు**

**నక్క రాజలింగును నిండా ముంచేందుకు కుట్రలు చేస్తున్న దోపిడీ దారులు**

**నిధుల దుర్వినియోగంలో క్రిమినల్ కేసులు తప్పవు**

**చట్టాలు దోపిడీ దారులకు చుట్టాలు కాదు**

**తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి ఆరోపణ**

**ధర్మపురి/బుగ్గారం :** ప్రజలను, ప్రభుత్వ నిధులను దోచుకున్న దొంగలు అంతా కలిసి తనపై తప్పుడు ఆరోపణలతో దొంగ పిర్యాదులు చేయించారని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి ఆరోపించారు. శుక్రవారం ఆయన బుగ్గారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద విలేఖరులతో మాట్లాడారు. బుగ్గారం గ్రామానికి చెందిన నిరుపేద దళిత వృద్ధుడు నక్క రాజలింగు కు మద్యం త్రాగించి, మాయ మాటలు చెప్పి తప్పుడు, అసత్యపు ఆరోపణలతో గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తనపై పిర్యాదు చేయించారని ఆయన వివరించారు. బుగ్గారం గ్రామ పంచాయతీ లో జరిగిన భారీ నిధుల దుర్వినియోగం, భూ కబ్జాలు, అక్రమ కట్టడాలు, ఇతర అవినీతి, అక్రమాలను బయట పెట్టినందుకే కుట్ర పూరితంగా తనపై తప్పుడు ఆరోపణలతో నక్క రాజలింగును పావుగా వాడుకుంటున్నారని అన్నారు. నక్క రాజలింగుకు జరిగిన అన్యాయంపై చట్టబద్ధం గా, భారత రాజ్యాంగ బద్దంగా ధర్మంగా న్యాయ పోరాటం జరుగుతుందని వివరించారు. ఆ పోరాటంలో ఫలించే విజయం ద్వారా నక్క రాజలింగు చేకూరే సుమారు రూ.8,40,000 ఎనిమిది లక్షల నలభై వేల రూపాయల లబ్ధిని చెడగొట్టేందుకే ఈ దోపిడీ దారులు కుట్రలు పన్నారని ఆరోపించారు. ఈ దోపిడీ దొంగల్లోని ఒక వ్యక్తే గతంలో కుట్రతో నక్క రాజలింగు కు చెందిన 14 గుంటల భూమిని అప్పటి రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై రికార్డుల్లో తొలగించి ఇతరుల పేరున నమోదు చేయించి రాజకీయంగా లబ్ధి పొందినట్లు తెలిసిందన్నారు. నేడు కూడా అదే వ్యక్తి నక్క రాజలింగుకు భూమి రికార్డుల్లో నమోదు కాకుండా అడ్డుకునే కుట్రల్లో భాగమే ఈ ఎత్తుగడలు, ఈ తప్పుడు పిర్యాదులు

## సుకోవాలి

**నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం**

**నిడమనూరు, జూన్ 13(ప్రజాజ్యోతి):** భూ భారతి చట్టం-2025 లో రెవిన్యూ సదస్సు రైతులు సద్వినియోగం చేసుకోవాలని నిడమానూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం , నిడమానూరు తహశీల్దార్ జంగాల కృష్ణయ్య లు పేర్కోన్నారు.శుక్రవారం మండలంలోని రేగులగడ్డ గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో నిడమానూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం ,నిడమానూరు తహశీల్దార్ జంగాల కృష్ణయ్య,లు మాట్లాడుతూ ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం -2025 తీసుకొచ్చిందని తెలిపారు. అదేవిధంగా చట్టంలోని పలు అంశాలను రైతులకు వివరించారు.రేగులగడ్డ గ్రామానికి చెందిన రైతులు పలు సమస్యలపై 125 దరఖాస్తులు అందించారు. ఇందులో మిస్సింగ్ సర్వే నెంబర్ 17, పెండింగ్ మ్యుటేషన్- 0, డిఎస్ పెండింగ్ -0,విస్తీర్ణం సవరణ 16,భూమి స్వభావం 0 ,ఆధార్ చేంజ్ 2,పివోబి రిమూవల్ - 1,అసైన్ మెంట్ -18,

## రెవిన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం**

భూ భారతి చట్టం-2025 లో రెవిన్యూ సదస్సు రైతులు సద్వినియోగం చేసుకోవాలని నిడమానూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం , నిడమానూరు తహశీల్దార్ జంగాల కృష్ణయ్య లు పేర్కోన్నారు.శుక్రవారం మండలంలోని రేగులగడ్డ గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో నిడమానూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం ,నిడమానూరు తహశీల్దార్ జంగాల కృష్ణయ్య,లు మాట్లాడుతూ ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం -2025 తీసుకొచ్చిందని తెలిపారు. అదేవిధంగా చట్టంలోని పలు అంశాలను రైతులకు వివరించారు.రేగులగడ్డ గ్రామానికి చెందిన రైతులు పలు సమస్యలపై 125 దరఖాస్తులు అందించారు. ఇందులో మిస్సింగ్ సర్వే నెంబర్ 17, పెండింగ్ మ్యుటేషన్- 0, డిఎస్ పెండింగ్ -0,విస్తీర్ణం సవరణ 16,భూమి స్వభావం 0 ,ఆధార్ చేంజ్ 2,పివోబి రిమూవల్ - 1,అసైన్ మెంట్ -18, ,ఇనాం- 0,ఫౌతి 5,ఇతర దరఖాస్తులు -66లు అందాయి. ఈకార్యక్రమంలో పిసిసి డెలికేట్ మెంబర్ ముంగిశివమారయ్య, కోండాశ్రీనివాస్ రెడ్డి,జంగిలి రామయ్య, నిడమనూరు డిటి మల్లికార్జున్, ఆర్ ఐ లు సందీప్, రాజిరెడ్డి ,సీనియర్ అసిస్టెంట్ టివి మోహన్ కృష్ణ, జూనియర్ అసిస్టెంట్ హఫీజ్, బి సైదులు, జే.ఈశ్వర్ ,బి. ఆంజనేయులు, సిహెచ్ జనార్ధన్, అనిల్, రెవిన్యూ సిబ్బంది, రైతులు,తదితరులు,

## అమ్మ మాట

**- అంగన్వాడీ బాట కార్యక్రమం**




**చందూరు జూన్ 13 (ప్రజా జ్యోతి):** చందూరు మండల పరిధిలోని ధోని పాముల గ్రామ పంచాయతీ లో అంగన్వాడి కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మూడు సంవత్సరాల పిల్లలకు అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. ప్రీ స్కూల్ విద్య గురించి వివరించి, కొత్తగా అంగన్వాడి కేంద్రంలో ఎగ్ బిర్యానీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ జె యాదమ్మ, యుపిఎస్ టీచర్స్ సులోచన, ఝాన్సీ, అనిత, రజిత, గ్రామపంచాయతీ కార్యదర్శి అశోక్ రెడ్డి, అంగన్వాడీ టీచర్స్ నాగలక్ష్మి, తారక, ఆయా సైదమ్మ, పిల్లల తల్లులు, తదితరులు పాల్గొనడం జరిగింది.